# 13. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం GRK

**1900-1950** **భాగం 1**





# ఎరిక్ హాబ్స్ బామ్

తీవ్ర సంచలనాల యుగం

20వ శతాబ్దం

# 20 వ శతాబ్దం_ _ _

- ఒకవైపు తీవ్రమౌతున్న ఫాసిజం
- మరోవైపు చిగురిస్తున్న ప్రజాస్వామ్యం
- పెరుగుతున్న అక్షరాస్యత,సగటు ఆయుర్దాయం
- సినిమాల వంటి కొత్త కళల ఆవిర్భావం
- అభివృద్ధి చెందుతున్న సైన్సు
- పరమాణువు,జీవుల రహస్యాలను చేదించడం

- తొలి సారిగా మహిళలకు ఓటు హక్కు లభించడం

- 1918 లో బ్రిటన్ లో..




- ప్రపంచవ్యాప్తంగా వందకు పైగా దేశాలకు స్వాతంత్ర్యం
- గొప్ప ప్రయోగాల కాలం

GRK

- ఉదారవాదం,ప్రజాస్వామ్యం,పెట్టుబడిదారీ విధానం,కమ్యూనిజం- - -.
- తీవ్ర ఆర్థికమాంద్యం
- రెండు ప్రపంచ యుద్ధాలు
- 20 వ శతాబ్దం ఎన్నో ఆశలు,ప్రయోగాలు,ప్రమాదకర పరిణామాల సమ్మేళనం!

# ఉదారవాదం


- స్వేచ్ఛాయుత ఎన్నికలు
- పౌర హక్కులు
- పత్రికాస్వేచ్ఛ
- మతస్వాతంత్ర్యం
- స్వేచ్ఛా వాణిజ్యం
- ప్రైవేటు ఆస్తి




జాన్ లాక్

# గ్రేట్ డిప్రెషన్ (తీవ్ర ఆర్థిక మాంద్యం) (1929-1939)

- U.S. లో ప్రారంభమై యూరప్ కీ,మిగిలిన ప్రపంచానికీ అతివేగంగా వ్యాపించిన ఆర్థిక మాంద్యం
- తీవ్రమైన పేదరికం
- ఆకలి
- నిరుద్యోగం
- రాజకీయ అస్థిరత


తీవ్ర ఆర్ధిక మాంద్యం



# Two Families During the Depression





బోల్షివిక్ విప్లవం






**యూదుల నుండి కొనండి-మీ ప్రజలకి ద్రోహం చెయ్యండి**



# FAT MAN



20 వ శతాబ్దం ఎన్నో ఆశలు, ప్రయోగాలు, ప్రమాదకర పరిణామాల సమ్మేళనం





# ప్రపంచయుద్ధాలకు కారణాలు

- దీర్ఘకాల కారణాలు
- తక్షణ కారణాలు



# దీర్ఘకాల కారణాలు

- A. దురహంకారపూరిత జాతీయ వాదం
- B. సామ్రాజ్యవాదం
- C. రహస్య ఒప్పందాలు
- D. సైనికవాదం

# A. దురహంకారపూరిత జాతీయ వాదం

- ❖ నిజానికి మంచి ప్రేరేపణ
- ❖ జర్మనీ,ఇటలీ ల ఏకీకరణ కు కారణమయ్యింది
- ❖ కానీ తమపట్ల గర్వాన్నీ,ఇతరుల పట్ల ద్వేషాన్నీ కలగజేయడానికి దీన్ని వాడుకున్నారు
- ❖ ఇటలీ లో ఫాసిజం,జర్మనీ లో నాజీజం రెండూ విధ్వంసక రూపంలోని దురహంకారపూరిత జాతీయ వాదాలే.


బిస్మార్క్





# B. సామ్రాజ్య వాదం

- పారిశ్రామిక మూలధనం పెరగడం తో మార్కెట్లు,ముడిసరుకుల కోసం వలసల కై పోటీ పడసాగాయి పారిశ్రామిక దేశాలన్నీ(బ్రిటన్,ఫ్రాన్స్,అమెరికా,పోర్చుగల్......).
- కొత్త పారిశ్రామిక శక్తులు ఏర్పడటంతో ఇవి వలస ప్రాంతాలను తిరిగి విభజించాలని కోరుకున్నాయి(జర్మనీ,ఇటలీ,జపాన్.......).
- పాతశక్తులు దీనికి సిద్ధంగా లేవు
- ఇది తీవ్ర ఒత్తిడులకు,తరచూ యుద్ధాలకు కారణమవుతూ ఉండేది



GRK
Colonial Empires 1914
© 1997 Matthew White
Belgium
France
Great Britain
Japan
Portugal
Spain
Denmark
Germany
Italy
Netherlands
Russia
United States

- జర్మనీ కి తక్కువ వలసలున్నాయ్ కనుక బ్రిటన్,ఫ్రాన్స్,రష్యా ల నుంచి లాక్కోవాలని దాని ఆశ.
- జర్మనీ పరిశ్రమల్ని నాశనం చేసెయ్యాలని,దాని వలసల్ని లాక్కోవాలని ,టర్కీ,ఈజిప్ట్,పాలస్తీనా ప్రాంతాల్ని ఆక్రమించాలని బ్రిటన్ తహతహ
- జర్మనీ నుంచి సార్ గనుల ప్రాంతాన్ని ,గతం లో తన నుంచి లాక్కున్న ప్రాంతాల్ని వెనక్కి లాక్కోవాలని ఫ్రాన్స్ కలలు
- టర్కీని ,ఆస్ట్రియాని ,నల్లసముద్రం నుంచి మధ్యధరా కు పోయే జలసంధినీ పట్టుకోవాలని రష్యా కోరిక
- జపాన్ కి తూర్పు ప్రాంతాల్లో ఉన్న జర్మనీ వలసలు కావాలి

- రష్యాకి కావాల్సిన ప్రాంతాలే జర్మనీ కి,ఆస్ట్రియా కీ కూడా కావాలి.
- యుద్ధం వస్తే తను బ్రహ్మాండంగా సరుకులు అమ్ముకోవడం అమెరికా కు కావాలి.
- క్రమంగా సామ్రాజ్యవాదులు ఆక్రమించని ప్రాంతాలేవీ ప్రపంచం లో మిగిలి లేని స్థితి వచ్చేసింది.
- ఇక జరగాల్సింది ఒకళ్ళ  నుంచి ఒకళ్ళు లాక్కోవడమే.
- ప్రపంచ పునర్విభజనే.

- భూమండలం లో మొత్తం భూమి వైశాల్యం 13 కోట్ల30 లక్షల చ.కి.మీ.
- 20 వ శతాబ్దం ప్రారంభానికి - 8కోట్ల90 లక్షల చ.కి.మీ.ల భూమి వలసలు గా ఉంది.
- మిగిలిన 4 కోట్ల 40 లక్షల చ.కి.మీ. లు సామ్రాజ్యవాద దేశాల భూ భాగం.
- అంటే సామ్రాజ్యవాద దేశాలన్నీ కలిసి తమ వైశాల్యానికి రెండు రెట్ల భూమిని వలసలు గా ఆక్రమించాయన్న మాట!



THE DEVILFISH IN EGYPTIAN WATERS.



# C.రహస్య ఒప్పందాలు

- జర్మనీ చాన్స్ లర్ బిస్మార్క్ 1882 నాటికి ఆస్ట్రియా,ఇటలీ లతో రహస్య ఒప్పందాలు కుదుర్చుకోవడం తో ఒక త్రైపాక్షిక కూటమి ఏర్పడింది.

- 1907 నాటికి రష్యా,ఫ్రాన్స్,బ్రిటన్ లు మిత్రదేశాల కూటమి గా ఏర్పడ్డాయి

యూరప్ లో సాయుధ శాంతి వాతావరణం

# D. సైనికవాదం


భద్రతకు సైనికశక్తి మంచి మార్గమని ,సమస్యల పరిష్కారానికి యుద్ధమే సరైన విధానమని నమ్మడమే సైనిక వాదం

జర్మనీ,ఆస్ట్రియా,ఇటలీ..రష్యా,ఫ్రాన్స్,బ్రిటన్-ప్రధాన సైనిక శక్తులు

- 1880 నుండి1914 నాటికి ఈ ఆరు ప్రధాన శక్తుల సైనికఖర్చు మూడు రెట్లయింది(397 మిలి. పౌండ్లు)
- అతి పెద్ద శాశ్వత సైన్యాలు,తీవ్ర ఆయుధ పోటీ,ప్రజల్లో యుద్ధ సంసిద్ధత కల్పించడం..ఈ దేశాలన్నిట్లో జరిగింది
- ఆయుధోత్పత్తి సంస్థలు ఏర్పడిఅవి యుద్దాలను ప్రోత్సహిస్తూ లాభాలు పెంచుకోసాగాయి




# మొ.ప్ర.యు. విరుద్ధ కూటములు



# మొ.ప్ర.యు. తక్షణ కారణం

- 1914 జూన్ 28 న ఆస్ట్రియా ఆర్చ్ డ్యూక్ ఫ్రాంజ్ ఫెర్డినాండ్ ఒక సెర్బియన్ చేతిలో హత్య కు గురవ్వటం





మిత్ర-ఆకుపచ్చ . కేంద్ర-ఆరెంజ్ . తటస్థ-గ్రే

మొ.ప్ర.యు.

# 1919 వర్సయిల్స్ శాంతి సమావేశం



# వర్సయిల్స్ ఒప్పందం 1919 జూన్ 28

- ప్రపంచ మూడో వంతు జనాభా ని కలిగి ఉన్న 32దేశాల నుండి ప్రతినిధుల బృందాలు హాజరయ్యాయి.
- విజేతలైన మిత్రరాజ్యాలు కీలక పాత్ర పోషించిన ఈ సమావేశానికి సోషలిస్టు రష్యాను,ఓడిన రాజ్యాలను ఆహ్వానించలేదు.
- దీంతో ప్రపంచ భవిష్యత్ పై చర్చలు జరుపుతున్న వాళ్ళు ఈ దేశాల సలహాలు,భావాలను పరిగణన లోకి తీసుకోలేకపోయారు.

# వర్సయిల్స్ ఒప్పందం

- యుద్ధానికి భాధ్యురాలిగా జర్మనీ ని తీవ్రంగా శిక్షించాలని,మళ్ళీ కోలుకోకుండా దెబ్బ తీయాలని మిత్రదేశాలు భావించాయి.
- దానిపై అనేక భౌగోళిక పరిమితులను,సైనికకోతలను విధించారు.
- ఆఫ్రికా లోని వలసలను,1871 లో గెల్చుకున్న అల్సేస్,లోరైన్ లను వదులుకునేలా చేశారు.
- సైన్యాన్ని 9 లక్షల నుండి 1 లక్ష కు తగ్గించారు;జలాంతర్గాములు అసలొద్దన్నారు;యుద్ధనౌకలు 6 కు మించవద్దన్నారు.
- జర్మనీపై 650 కోట్ల పౌండ్ల నష్టపరిహారాన్నివిధించారు.

# జర్మనీ రీచ్ స్టాగ్ వద్ద ప్రజా నిరసన



# జర్మనీ సవాలు

వర్సయిల్స్ ఒప్పందం తమను బానిసత్వం లోకి నెడుతున్నదని జర్మనీ ప్రజలు భావించారు.

- దీంతో జర్మనీలో ప్రతిస్పందన ఏర్పడి హిట్లరు,అతడి నాజీ పార్టీ ప్రాభవం లోకి వచ్చాయి.
- కోల్పోయిందంతా తిరిగి పొందాలని కోరుకున్నారు.
- నాజీ ల కింద జర్మనీ తిరిగి వేగంగా పారిశ్రామికీకరణ చెందింది.
- యుద్ధం వల్లమాత్రమే ఉపయోగం లోకి వచ్చే ఆయుధపరిశ్రమను,అతి పెద్ద సైన్యాన్ని నిర్మించుకుంది.




నానాజాతి సమితి

- భవిష్యత్ యుద్ధాల నివారణకు వర్సయిల్స్ ఒప్పందం నానాజాతిసమితి ని ఏర్పాటు చేసింది.
- అంతర్జాతీయ ఆరోగ్య,కార్మిక,న్యాయ సంస్థలను దీని కింద ఏర్పాటు చేశారు.
- ఆచరణలో నానాజాతిసమితి విఫలమైంది.
- రష్యా,జర్మనీ లను సమితిలో చేర్చుకోలేదు.
- స్థాపకుడు ఉడ్రో విల్సనే అయినా అమెరికా నే చేరలేదు.
- సమితి అత్యున్నత దశ అయిన 1934 నాటికి సైతం 58మందే సభ్యులు.
- అంతర్జాతీయ ఒప్పందాలను ఉల్లంఘించకుండా,ఇతర దేశాలపై దండెత్తకుండా జర్మనీ,ఇటలీ లను ఇది ఆపలేక పోయింది.

నానాజాతి సమితి వైఫల్యం

# సామ్యవాదం, రష్యా పట్ల భయాలు

- రష్యా లో 1917 లో విప్లవం సంభవించి కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది.
- బ్రిటన్ వంటి పాశ్చాత్య పెట్టుబడిదారీ దేశాలు యూరప్ లోనూ ఇలాంటి విప్లవాలే వస్తాయేమోనని భయపడ్డాయి.
- సోవియట్ సోషలిజానికి వ్యతిరేకంగా నాజీ లను బలపరిచాయి.
- ***హిట్లర్ ని సంతృప్తి పరచడం*** **అనే విధానాన్ని అవలంబించాయి.**



# రెండు ప్రపంచ యుద్ధాలకు ఉమ్మడి గా గల కారణాలు

- దురాక్రమణ పూర్వక జాతీయవాదం
- సామ్రాజ్యవాదం
- రహస్య ఒప్పందాలు
- సైనికవాదం

# రెం.ప్ర.యు.కి దోహదపడ్డ ప్రత్యేక అంశాలు

- వర్సాయిల్స్ ఒప్పంద తీవ్రత
- జర్మనీ సవాలు
- నానాజాతి సమితి వైఫల్యం
- సామ్యవాదం పట్ల,రష్యా పట్ల భయాలు

# రెం.ప్ర.యు. -విరుద్ధ కూటములు

## మిత్ర రాజ్యాలు

బ్రిటన్
ఫ్రాన్స్
అమెరికా
చైనా,రష్యా

## కేంద్ర(అక్ష) రాజ్యాలు


జర్మనీ
ఇటలీ
జపాన్

# రెం.ప్ర.యు. తక్షణ కారణం

- వర్సయిల్స్ ఒప్పందం 95 శాతం జర్మన్లు గల ప్రాంతం లో డాంజింగ్ రేవు పట్టణాన్ని సృష్టించి నానాజాతి సమితి నియంత్రణ లో ఉంచి పోలండ్ కు అప్పగించింది.
- దాన్ని జర్మనీ కి అప్పగించాలని హిట్లర్ కోరాడు.
- అందుకు పోలండ్ నిరాకరించడం తో 1939 september 1న పోలండ్ పై దండెత్తాడు.(పోలండ్ కు బ్రిటన్ తోసైనిక ఒప్పందముంది)



# ప్రపంచ యుద్ధాల పరిణామాలు






F A T

M A N











పెరల్ హార్బర్






ముందు,తర్వాత ..నాగసాకి



హిరోషిమా

# మరణాలు, విధ్వంసం

- ముందెన్నడూ చూడనంత విధ్వంసం,మరణాలు
- మొ.ప్ర.యు.లో కోటి మంది సైనికులు (75వేల భారతీయ సైనికులు కూడా) చనిపోయారు
- రెం.ప్ర.యు. లో 2.2 నుండి 2.5 కోట్లమంది సైనికులు,
- 4 నుండి5.2 కోట్ల మంది పౌరులు చనిపోయారు(హోలోకాస్ట్,నాగసాకి,హిరోషిమా)
- అణుబాంబుల వల్ల లుకేమియా,క్యాన్సర్ ల వంటి సమస్యలు దశాబ్దాలపాటు...

# ప్రజాస్వామ్య సూత్రాల పునరుద్ఘాటన

- అధికారం ప్రజాస్వామ్యబద్ధం గా ఉండాల్సిన అవసరాన్ని అందరూ గుర్తించారు.
- మొ.ప్ర.యు.తో పాటే అనేక సామ్రాజ్యాలు అంతమయ్యాయి.
- (ఆస్ట్రోహంగేరియన్,ఓట్టోమాన్,రష్యన్,జర్మన్ సామ్రాజ్యాలు..)
- ఈ యుద్ధానంతరం వలసల స్వాతంత్రానికి సిద్ధాంతపరమైన అంగీకారం మొదలైంది
- రెం.ప్ర.యు.తర్వాతఅనేక వలసలు స్వాతంత్ర్యం పొందటం మొదలయింది.



# అధికార సమతౌల్యం లో మార్పు

- సామ్రాజ్యాల అంతం
- మధ్య,తూర్పు యూరప్ ప్రాంతాల పునర్విభజన
- వలసలు విముక్తమవడం
- ప్రపంచ పటం రూపురేఖల మార్పు



# కాల పట్టిక

| | |
|---|---|
| • మొ.ప్ర.యు.ప్రారంభం | ఆగస్టు 1,1914 |
| • రష్యా విప్లవం | 1917 |
| • మొ.ప్ర.యు.ముగింపు | 1918 |
| • వర్సయిల్స్ ఒప్పందం | 1919 |
| • నానాజాతిసమితి | 1919 |
| • జర్మనీ లో హిట్లర్ ప్రాభవం | 1933 |
| • రెం.ప్ర.యు.ఆరంభం | 1939 |
| • రష్యా పై జర్మనీ దండెత్తడం | 1942 |
| • రెం.ప్ర.యు.ముగింపు | 1945 |
| • ఐ.రా.స. | 1945 |

# అంతర్జాతీయ సంస్థలు

GRK

ఐక్యరాజ్యసమితి

- శాంతిని నెలకొల్పడం
- మానవ హక్కులను కాపాడటం
- అంతర్జాతీయ చట్టాల్నిగౌరవించడం
- సామాజిక ప్రగతిని ప్రోత్సహించడం

UNESCO


unicef

W.H.O.

International Labour Organization

# 1971 భారత్-పాక్ యుద్ధము

- 1971 నవంబరు 3 నుండి 16 వరక
- దాదాపు 13 వేల మంది చనిపోయారు.
- 14 వేల మంది గాయపడ్డారు
- 90 నుండి 93 వేల మంది పాక్ సైనికులు బందీలయ్యారు








- Page no.178,181 ల లోని గ్రాఫ్ లు చూసి కొన్ని ప్రశ్నలు తయారు చెయ్యండి..జవాబులివ్వండి.
- వర్సయిల్స్ సంధి లోనే రెం.ప్ర.యు.బీజాలున్నాయి-వ్యాఖ్యానించండి.
- 'హిట్లర్ ని సంతృప్తి పరచడం' అన్న విధానం పట్ల మీ అభిప్రాయం?
- ఆయుధ పరిశ్రమలు,అతి పెద్ద సైన్యాలు ఇప్పుడు కూడా చాలా దేశాల్లో ఉన్నాయి-సమంజసమా?
- భారతదేశ సైనిక ఖర్చు ఏడాదికెంత?ఇంత అవసరమా?చర్చించండి.
- పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం ప్రభావాన్ని వివరించండి.
- 20 వ శతాబ్దం ఏమని వర్ణించబడింది? ఎందుకు?
- యుద్ధ భయం లేని ప్రపంచం కోసం మీరిచ్చే సూచనలు..?
- 'అధికార కేంద్రాలు' నేటికీ ప్రపంచం లో ఉన్నాయా?..
- మహిళలకు ఓటు హక్కు కోసం సుదీర్ఘ పోరాటం అవసరమయింది.ప్రస్తుతం స్త్రీ లకు సమాన హక్కులున్నాయా?..
- ప్రపంచ యుద్ధాలకు,స్త్రీలకు ఓటు హక్కు రావడానికి గల సంబంధాన్ని కనుగొనండి.

# Special Thanks to

## Sri. Raghava Reddy, SA, SS,
## Prakasam Dist.

# FOR MORE SOCIAL STUDIES

## PPTs, Videos, Previous Question Papers, Model papers, Lesson Plans, Teaching Notes, Materials, Maps……etc., in Telugu and English Mediums of APSCERT syllabus.

## Visit

http://sureshsrikalahasti.weebly.com/
gurudeva.com - new
http://mana social.weebly.com
https://www.youtube.com/user/1973shekar
https://www.youtube.com/user/kunaatisuresh